కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

https://kirontypeinstitute985233150.wordpress.com/

శ్రీ శంకరాచార్య విరచిత

“ నిర్వాణ షట్కము ” - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ శంకరాచార్య విరచిత "నిర్వాణ షట్కము"

నిర్వాణ శతకం (ఆత్మ శతకం) (నీవెవరో తెలుసుకో)

చిదానంద రూపః

"శివోహం శివోహం" - భావార్థముతో.

నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని - నా ఆనందకరమైన స్థితే శివ - నేను శివుడిని - నేను శివుడిని.



--- || ---

నీవు ఎవరు? అని శ్రీ శ్రీ శ్రీ గోవింద భగవత్పాదాచార్యులు అడిగిన ప్రశ్నకు శ్రీ శంకరాచార్యులు ఇచ్చిన సమాధానమే ఈ నిర్వాణ షట్కమ్.

--- || ---

01. మనో బుద్ధ్యహంకార చిత్తాని నాహం
న (చ శ్రోత్రం) కర్ణం న జిహ్వా న చ ఘ్రాణనే(త్రం)త్రే।
న చ వ్యోమ భూమి ర్న తేజో న వాయుః
చిదానంద రూపః శివోహం శివోహమ్॥

మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము నేను కాను. చెవి, నాలుక, ముక్కు, కన్ను నేను కాను. ఆకాశము, భూమి, నిప్పు, గాలి నేను కాను. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.

నేను మనస్సు కాదు, బుద్ధి కాదు, చిత్తము కాదు, అహంకారం కూడా కాదు. నేను పంచేంద్రియాలు కాదు. నేను పంచభూతాలు కాదు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నేను చిదానంద రూపాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము నేను కాను. చెవి, నాలుక, ముక్కు, కన్ను ఇవేవీ నేను కాను. నేను పంచ భూతములను కాను. కర్మేంద్రియములను, జ్ఞానేంద్రియములను కాను. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

02. న చ ప్రాణ సంజ్ఞో న వై పంచ (ప్రాణ) వాయుః
న వా సప్తధాతు ర్నవా పంచ కోశాః।
నవాక్పాణి పాదౌ న చోపస్థ పాయూ
చిదానంద రూపః శివోహం శివోహం॥

ప్రాణమనుబడునది నేను కాను. పంచప్రాణములు (ప్రాణ - అపాన - వ్యాన - ఉదాన - సమానములు) నేను కాను. ఏడు ధాతువులు (రక్త - మాంస - మేదో - అస్థి - మజ్జా - రస - శుక్రములు) నేను కాను. ఐదు కోశములు (అన్నమయ - ప్రాణమయ - మనోమయ - విజ్ఞానమయ - ఆనందమయములు) నేను కాను. వాక్కు - పాణి - పాద - పాయు - ఉపస్థలు నేను కాను. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.

నేను ప్రాణాన్ని కాదు. పంచవాయువులు నేను కాదు. సప్త ధాతువులు నేను కాదు. పంచకోశాలు నేను కాదు. కర్మేంద్రియాలు నేను కాదు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నేను చిదానంద రూపాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

నేను ప్రాణమును కాను. పంచ వాయువులును కాను. రక్తము, మాంసము, మేదస్సు మొదలైన సప్తధాతువులను కాను. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ ములనబడు పంచ కోశములను కూడా నేను కాను. కాళ్ళు, చేతులు కాను. పాయు ఉపస్తలు కూడా నేను కాను. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

03. న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ
న మే వై మదో నైవ మాత్సర్యభావః।
న ధర్మో న చార్థో న కామో న మోక్షః
చిదానంద రూపః శివోహం శివోహం॥

నాకు ద్వేషము – అనురాగము లేవు. నాకు లోభము – మోహము లేవు. మదము లేదు. మాత్సర్యము లేదు. ధర్మము లేదు. అర్థము లేదు. కామము లేదు. మోక్షము లేదు. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.

నాలో రాగద్వేషములు లేవు. లోభమోహాలు లేవు. నాలో మదమాత్సర్యాలు లేవు. ధర్మార్థకామమోక్షాలు నేను కాదు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నేను చిదానంద రూపాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

నాకు రాగ ద్వేషములు, లోభ మోహములు, మద మాత్సర్యములు, ధర్మార్థ కామ మోక్షములు లేవు. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

04. న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మన్త్రో న తీర్థం న వేదా న యజ్ఞః
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
చిదానంద రూపః శివోహం శివోహం॥

నాకు పుణ్యము లేదు. పాపము లేదు. సుఖము లేదు. దుఃఖము లేదు. మంత్రము లేదు. తీర్థము లేదు. వేదములు లేవు. యజ్ఞములు లేవు. నేను భోజనము కాను తినదగిన పదార్థము కాను. తినువాడను కాను. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.

నాకు పుణ్యపాపాలు లేవు. నాకు సుఖదుఃఖాలు లేవు. మంత్రాలు, తీర్థాలు, వేదాలు, యజ్ఞాలు నేను కాదు. అనుభవించే వాన్ని నేను కాదు. అనుభవింపదగిన వస్తువు నేను కాదు. అనుభవం నేను కాదు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నేను చిదానంద రూపాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

నాకు పాప పుణ్యములు, సుఖ దుఃఖములు లేవు. మంత్ర జపములు, తీర్థ సేవలు, వేద యజ్ఞములు లేవు. భోజన పదార్థము, భోజనము, భోక్త నేను కాదు. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

05. న మే మృత్యు శంకా న మే జాతి భేదః
పితా నైవ మే నైవ మాతా న జన్మః।
న బంధు ర్న మిత్రం గురుర్నైవ శిష్యః
చిదానంద రూపః శివోహం శివోహం॥

నేను మృత్యువును కాను. సందేహము కాను. నాకు జాతి భేదము లేదు. నాకు తండ్రి లేడు. తల్లి లేదు. జన్మ లేదు. బంధువు లేడు. మిత్రుడు లేడు. గురువు లేడు. శిష్యుడు లేడు. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.

నాకు జననమరణాలు లేవు. నాలో జాతి భేదాలు లేవు. నాకు తల్లిదండ్రులు లేరు. నాకు బంధుమిత్రులు లేరు. నాకు గురుశిష్యులు లేరు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

మృత్యువు, భయము, జాతి భేదము నాకు లేవు. నాకు తల్లి, తండ్రి, బంధు మిత్రులు, గురు శిష్యులు లేరు. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

06. అహం నిర్వికల్పో నిరాకార రూపో
విభూత్వాచ్ఛ సర్వత్ర సర్వేంద్రియాణామ్।
న చా సంగతం నైవ ముక్తి న మేయః
చిదానంద రూపః శివోహం శివోహం॥

నేను నిర్వికల్పుడను. ఆకారం లేనివాడను. అంతటా వ్యాపించి ఉన్నాను. అన్ని ఇంద్రియములతో నాకు సంబంధము లేదు. మోక్షము లేదు. బంధము లేదు. చిదానంద రూపుడగు శివుడను నేను. శివుడను నేను.


నాలో మార్పులు లేవు. నాకు రూపం లేదు. నేను అంతటా ఉన్నాను. సర్వేంద్రియాలను వికసింపజేస్తున్నాను. అన్నింటిలో సమానంగా ఉన్నాను. నాకు బంధమోక్షాలు లేవు. కానీ, నేను అంతటా విస్తరించియున్న ఆనందాన్ని. నేను చిదానంద రూపాన్ని. నా ఆనందకరమైన స్థితే శివ. నేను శివుడిని. నేను శివుడిని.

నేను నిర్వికల్పుడను. వికల్పము లేని వాడిని. సర్వాంతర్యామియై నిరాకార రూపుడను. సర్వేంద్రియ ములతో నాకు ఎప్పుడూ సంబంధము లేదు. నాకు మోక్ష బంధములు లేవు. నేను చిదానంద రూపుడను. శివుడను. నేనే శివుడను.

చిదానంద రూపః శివోహం శివోహం - - : - - చిదానంద = చిత్ + ఆనంద - - - చిత్ = (ఆత్మ, మనస్సు, ఆలోచనలు) + ఆనంద (ఆనందం) రూప్ = రూపం. శివోహం = శివ + అహమ్ (నేను) - అంటే .. నేను శివుడు ... " నా ఆనందకరమైన స్థితే శివ"

// ఇతి శ్రీ శంకరాచార్య విరచిత "నిర్వాణ షట్కము" సమాప్తమ్//

- - - = - - -



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)